ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 23-11-2025 సంపుటి : 1 సంచిక :157 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## విదేశీ ఉద్యోగుల్ని అనుమతించకపోతే విజయం సాధించలేం: ట్రంప్

ఇది మాగా సభ్యులు అర్థం చేసుకోవాలి

నిన్న మొన్నటి వరకు హెచ్-1బీ వీసా ఉద్యోగులంటేనే ఒంటికాలిపై లేచి వారిపై కఠిన ఆంక్షలు విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మెల్లిమెల్లిగా తత్తం బోధపడుతున్నట్టుంది.



వాషింగ్టన్ : నిన్న మొన్నటి వరకు హెచ్-1బీ వీసా ఉద్యోగులంటేనే ఒంటికాలిపై లేచి వారిపై కఠిన ఆంక్షలు విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మెల్లిమెల్లిగా తత్తం బోధపడుతున్నట్టుంది. విదేశీ ఉద్యోగుల మిగతా 2లో

## ఇదే తుది పరిష్కారానికి ఆధారం కావచ్చు

ప్రతిపాదనను తిరస్కరిస్తే

తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక

ఆత్మగౌరవం, అమెరికా మద్దతు మధ్య నలిగిపోతున్న ఉక్రెయిన్



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 28-అంశాల మిగతా 2లో

### అపోహలు నమ్మొద్దు..

## ఆరు నెలల్లో పరిష్కరిస్తాం

ఆరు నెలల్లో రాజధాని రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

అమరావతి రాజధాని రైతుల సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్ర మంత్రి నారాయణ, తెనాలి ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ కమిషనర్, అడిషనల్ కమిషనర్, రైతు జేఏసీ ప్రతినిధులతో కలిసి నిర్వహించిన త్రిసభ్య కమిటీ సమావేశానికి హాజరయ్యారు.



అమరావతి రాజధాని రైతుల సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.రాష్ట్ర మంత్రి నారాయణ, తెనాలి ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ కమిషనర్, అడిషనల్ కమిషనర్, రైతు జేఏసీ ప్రతినిధులతో కలిసి నిర్వహించిన త్రిసభ్య కమిటీ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వ కారణంగా డెవలప్మెంట్ పనులు నిలిచిపోయాయి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మిగతా 2లో

మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై మరింత క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు

ఏపీ వైద్య రంగంపై సీఎం చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు

పీపీపీ విధానంలో ఏర్పాటు చేసే వైద్య కళాశాలలు ప్రభుత్వ నియంత్రణలోనే!

గ్రామీణ పేదలకు ఉచిత వైద్యమే లక్ష్యం... చంద్రబాబు స్పష్టీకరణ

కుప్పంలో 'సంజీవని' ప్రాజెక్టు.. ఆరోగ్య రంగంలో గేమ్ ఛేంజర్ అన్న సీఎం

శ్రీ సత్యసాయి బాబా స్ఫూర్తితో గిరిజన మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వ పని చేస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

పుట్టపర్తిలో జరిగిన సత్యసాయిబ బాబా శత జయంతి ఉత్సవాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆయన హాజరయ్యారు.

సత్యసాయి ట్రైబల్ వుమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాంను వేదికపై ప్రకటించారు.

అందులో భాగంగా గిరిజన మహిళలకు సూపర్ స్పెషాలిటీ సేవలను అందిస్తామన్నారు.

### సత్యసాయిబాబా స్ఫూర్తితో గిరిజన

## మహిళల సంక్షేమం

**సత్యసాయి సిద్ధాంతాన్ని పంచుకుందాం**

**నీటి ప్రాజెక్టుల కోసం తాకట్టు పెట్టాలనుకున్నారు**

**కోటీశ్వరుల పిల్లలు పేదల సేవ చేస్తారు**



సత్యసాయి సన్నిధిలో కోటీశ్వరుల పిల్లలు పేదలకు సేవ చేయడం తన కళ్లారా చూశానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అలా సేవా భావాన్ని అలవరచుకునేందుకు వారి తల్లిదండ్రులు పంపడం నిజంగా గొప్ప విషయమన్నారు.

సత్యసాయి బాబా స్ఫూర్తితో గిరిజన మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వ పని చేస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పుట్టపర్తిలో జరిగిన సత్యసాయిబ బాబా శత జయంతి ఉత్సవాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సత్యసాయి ట్రైబల్ వుమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాంను వేదికపై ప్రకటించారు. అందులో భాగంగా గిరిజన మహిళలకు సూపర్ స్పెషాలిటీ సేవలను అందిస్తామన్నారు. అంతేకాకుండా టెలిమెడిసిన్ సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు. మెడికల్ స్క్రీనింగ్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ కు చికిత్సను అందిస్తామన్నారు. అంతేకాకుండా త్రాగునీటిని సరఫరా చేస్తామని పేర్కొన్నారు. పేదరికం కారణంగా సమస్యలను ఎదుర్కొంటున్న గిరిజన మహిళలను చదివిస్తే, మిగతా 2లో

## పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టించిన బాబు



- కూటమి పాలనలో పోలీసు వ్యవస్థ దిగజారిపోయిందన్నారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి.
- చంద్రబాబు, అనిత వల్లే పోలీసు వ్యవస్థ దిగజారిపోయిందన్నారు.
- కూటమి పాలన అవినీతికి కేరాఫ్. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతుంది. ప్రజల రక్షణ కోసం పోలీసులను ఉపయోగించడం లేదు.

కూటమి పాలనలో పోలీసు వ్యవస్థ దిగజారిపోయిందన్నారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి. మిగతా 2లో

## హైదరాబాద్‌లో పౌల్ట్రీ ఈవెంట్



- 25వ తేదీ నుంచి 3 రోజుల పాటు నిర్వహణ
- సీఎం రేవంత్‌కు పౌల్ట్రీ సంఘాల ఆహ్వానం
- పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్-2025 పేరుతో దక్షిణాసియాలోనే అతి పెద్ద పౌల్ట్రీ ఈవెంట్‌కు హైదరాబాద్ వేదిక కానుంది.

పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్-2025 పేరుతో దక్షిణాసియాలోనే మిగతా 2లో

### కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కుల

## పరిరక్షణలో ఇంత నిర్లక్ష్యమా?

**నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోంది**

విభజన చట్టం 11వ షెడ్యూల్ బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను యథాతథంగా కొనసాగించాలని చెప్పింది

కేడబ్ల్యూడీటీ-2కు కేంద్రం 2023లో జారీ చేసిన అదనపు మార్గదర్శకాలు చట్టవిరుద్ధమని సుప్రీంకోర్టులో కేసు వేశాం



కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల పరిరక్షణలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా? మిగతా 2లో

### వాటి పరిష్కారం కోసం

## కమిటీ సమాలోచనలు చేసింది.

**రైతులకు అన్యాయం జరగనివ్వం..**

సీఆర్డీఏ కార్యాలయంలో ఈరోజు సమావేశమైన త్రిసభ్య కమిటీ

రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరు

రైతులు లేవనెత్తిన అంశాలపై చర్చ



ప్రభుత్వంపై విశ్వాసంతో రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వబోమని ఏపీ పురపాలక శాఖ మంత్రి మిగతా 2లో

### కేటీఆర్ అండ్ కో తెలంగాణ

## అభివృద్ధిని అడ్డుకుంటున్నారు



- మాజీ మంత్రి కేటీఆర్ కి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.
- పచ్చ కామెర్లు వచ్చిన వారికి లోకం అంతా పచ్చగానే కనపడుతోందని.. కేటీఆర్‌కి కూడా అలాగే ఉందని విమర్శించారు.

మాజీ మంత్రి కేటీఆర్ కి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మిగతా 2లో

ఈ నెల 29న దీక్షా దివస్‌ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు.

దశాబ్దంన్నర క్రితం, పార్టీ అధినేత కేసీఆర్ 'తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ సచ్చుడో' అనే గొప్ప త్యాగ నిరతితో దీక్షను చేపట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని పేర్కొన్నారు.

తెలంగాణ చరిత్రలో ఘనమైన ఈ ఘట్టాన్ని పురస్కరించుకొని దీక్షా దివస్‌ను పెద్ద ఎత్తున నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

దీనికి సంబంధించి ఆయన ఈరోజు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జిల్లా అధ్యక్షులు, పార్టీ జనరల్ బాడీ సభ్యులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, దీక్షా దివస్ నిర్వహణకు సంబంధించిన మార్గదర్శనం చేశారు.

దీక్షా దివస్ నిర్వహణకు ముందుగా, ఈ నెల 26వ తేదీన అన్ని జిల్లాల పార్టీ కేంద్రాల్లో ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాలు నిర్వహించుకోవాలని కేటీఆర్ సూచించారు.

ఈ సమావేశాలకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు సహా ఇతర కీలక నాయకులందరినీ ఆహ్వానించాలని ఆయన ఆదేశించారు.

ఈ సన్నాహక సమావేశాల ముఖ్య ఉద్దేశం, నవంబర్ 29న పార్టీ ఘనంగా నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమేనని కేటీఆర్ స్పష్టం చేశారు.

### ఈ నెల 29న దీక్షా దివస్

## ఘనంగా నిర్వహించాలి

**కేసీఆర్ భారీ కటౌట్‌కు పాలాభిషేకం చేయాలి**

**ఫోటో ప్రదర్శనను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి**

**జిల్లా కేంద్రాలు, పట్టణాలను బ్యానర్లు, ఫ్లెక్సీలతో అలంకరణ పూర్తి చేయాలి**

**పార్టీ కార్యాలయం ప్రాంగణాన్ని కూడా సుందరంగా అలంకరించాలి**



దీక్షా దివస్ సందర్భంగా జరిగిన అనేక కీలక సంఘటనలు, వార్తలు, పరిణామాల సమాహారంతో కూడిన ఫోటో ప్రదర్శనను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఫోటోలను పార్టీ కేంద్ర కార్యాలయం జిల్లాకు పంపిస్తుందని.. వీటితో పాటు, స్థానిక జిల్లాల్లో దీక్షా దివస్ సందర్భంగా జరిగిన సంఘటనల ఫోటోలు, వార్తా కవరేజ్ క్లిప్పింగ్‌లతో మరొక ఉప విభాగాన్ని కూడా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు.

ఈ నెల 29న దీక్షా దివస్‌ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించ నున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దశాబ్దంన్నర క్రితం, మిగతా 2లో

### సోకాల్డ్ కమ్యూనిస్టులు, అర్బన్ నక్సల్స్‌కు

## మోదీ చేసిన అభివృద్ధి కనిపించడం లేదా?



- కాంగ్రెస్ ఏం చేసిందని ఆ ప్రభుత్వంలో భాగస్వాములయ్యారు?
- నైతికత ఉంటే ఆ పదవులకు రాజీనామా చేసి మాట్లాడండి
- కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ ఆమోదాన్ని స్వాగతిస్తున్నా

'సోకాల్డ్ కమ్యూనిస్టులు, అర్బన్ నక్సల్స్‌కు ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి కనిపించడం లేదా ? మిగతా 2లో

# విదేశీ ఉద్యోగుల్ని అనుమతించకపోతే విజయం సాధించలేం: ట్రంప్

అవసరం అమెరికాకు చాలా ఉందని ఆయన తాజాగా అంగీకరించారు. ఈ విషయాన్ని 'మాగా' మద్దతుదారులు అర్థం చేసుకోకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. అమెరికా-సౌదీ పెట్టుబడుల ఫోరంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలో చాలా పెద్ద సంఖ్యలో ప్లాంట్లను నిర్మిస్తామని, వాటిలో పనిచేసేందుకు నైపుణ్యం కలిగిన విదేశీయులను తీసుకురావాల్సి ఉంటుందన్నారు. వారు అమెరికన్లకు కూడా ఆ నైపుణ్యాలను నేర్పించాలని ఆయన పేర్కొన్నారు. యూఎస్‌లోని కంపెనీల్లో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టి వారిని అనుమతించక పోతే తాము విజయం సాధించలేమని ఆయన అంగీకరించారు. విదేశీ వృత్తి నిపుణులు వేలాది మందిని తమతో తీసుకురావాలని, తాము వారిని స్వాగతిస్తామని చెప్పారు.అమెరికా, భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. అమెరికా ప్రభుత్వం భారత్‌కు రెండు కీలకమైన సైనిక పరికరాల విక్రయానికి ఆమోదం తెలిపింది. దాదాపు 93 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 775 కోట్లు) విలువైన ఈ ఒప్పందంలో అధునాతన ఎక్స్‌కాలిబర్ ప్రాజెక్టైల్స్, జావెలిన్ క్షిపణి వ్యవస్థలు ఉన్నాయి. ఈ డీల్‌లో 216 ఎం982ఏ1 ఎక్స్‌కాలిబర్ వ్యూహాత్మక ప్రాజెక్టైల్స్, 100 ఎఫ్‌జీఎం148 జావెలిన్ క్షిపణులు, 25 తేలికపాటి కమాండ్ లాంచ్ యూనిట్లు (సీఎల్‌యూ) ఉన్నాయి.

# ఇదే తుది పరిష్కారానికి ఆధారం కావచ్చు

శాంతి ప్రణాళికకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. 2022 నుంచి కొనసాగుతున్న ఈ భీకర యుద్ధానికి ఒక తుది పరిష్కారం కనుగొనడానికి ఈ ప్రణాళికను ప్రాతిపదికగా తీసుకోవచ్చని ఆయన శుక్రవారం వ్యాఖ్యానించారు.టెలివిజన్‌లో చేసిన ప్రసంగంలో పుతిన్ ఈ విషయం వెల్లడించారు. అమెరికా నుంచి తమకు ప్రతిపాదన అందిన విషయాన్ని ధ్రువీకరించారు. "తుది శాంతియుత పరిష్కారానికి దీనిని ఆధారంగా ఉపయోగించుకోవచ్చని నేను నమ్ముతున్నాను" అని పుతిన్ పేర్కొన్నారు. అలాస్కాలోని యాంకరేజ్‌లో జరిగిన చర్చల సందర్భంగా అమెరికా వైపు నుంచి కొన్ని సర్దుబాట్లు, సౌలభ్యం చూపాలని కోరినట్లు పుతిన్ తెలిపారు. కొన్ని క్లిష్టమైన సమస్యలు ఉన్నప్పటికీ రష్యా ఈ ప్రతిపాదనకు అంగీకరించిందని ఆయన వివరించారు.అదే సమయంలో ఈ ప్రతిపాదనను ఉక్రెయిన్ తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పుతిన్ హెచ్చరించారు. "ఒకవేళ కీవ్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈ ప్రతిపాదనను తిరస్కరిస్తే గతంలో కుపియాన్స్క్‌లో జరిగిన పరిణామాలే యుద్ధరంగంలోని ఇతర కీలక ప్రాంతాల్లోనూ పునరావృతం అవుతాయి. మొత్తం మీద ఈ పరిస్థితి మాకు ఆమోదయోగ్యమే" అని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు, ఈ శాంతి ప్రణాళిక రష్యా డిమాండ్లకు అనుకూలంగా ఉందని భావిస్తున్న ఉక్రెయిన్ తీవ్ర సందిగ్ధంలో పడింది. దీనిపై జెలెన్‌స్కీ మాట్లాడుతూ "ఇప్పుడు ఉక్రెయిన్ ముందు చాలా కఠినమైన ఎంపిక ఉంది. ఆత్మగౌరవాన్ని వదులుకోవడమా? లేక ఒక ప్రధాన భాగస్వామి (అమెరికా) మద్దతును కోల్పోవడమా? అనేది తేల్చుకోవాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, నిజమైన, గౌరవప్రదమైన శాంతిని అందించే ప్రణాళిక కోసం తాము ఎదురుచూస్తున్నామని, ట్రంప్ బృందం ప్రయత్నాలను గౌరవిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ శాంతి ప్రణాళికను అంగీకరించేందుకు ఉక్రెయిన్‌కు వచ్చే గురువారం వరకు ట్రంప్ గడువు విధించారు.

# పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టించిన బాబు

చంద్రబాబు, అనిత వల్లే పోలీసు వ్యవస్థ దిగజారిపోయిందన్నారు. మూడు సింహాల పోలీసులు.. మూడు పార్టీలకు తొత్తులుగా మార్చారు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'ఏపీలో పోలీసు వ్యవస్థలను చంద్రబాబు, లోకేస్ భ్రష్టు పట్టించారు. కూటమి పాలన అవినీతికి కేరాఫ్. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతుంది. ప్రజల రక్షణ కోసం పోలీసులను ఉపయోగించడం లేదు. మన పోలీసు శాఖకు వందకి 16.70 పాయింట్స్ వచ్చాయి. మన పోలీసు వ్యవస్థ అన్ని రంగాల్లో పతనం అయ్యింది. కేంద్ర హోం శాఖ ఇచ్చిన నివేదిక ద్వారా వివరాలు అన్నీ వెల్లడయ్యాయి.జగన్ పాలనలో మన హోం శాఖ 85 అవార్డులు సంపాదించింది. కేంద్రం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఏపీ చివరిలో ఉంది. ర్యాంకింగ్స్‌లో 36వ స్థానంలో ఉన్నాం.. ఇదేనా మంచి ప్రభుత్వం. ఇది బ్యాడ్ గవర్నెన్స్. కూటమి మంచి ప్రభుత్వం కాదు.. ముంచే ప్రభుత్వం. పోలీసు వ్యవస్థ ఫెయిల్యూర్‌కు చంద్రబాబే కారణం. ఏపీ పోలీస్ వ్యవస్థ తీరు సిగ్గుచేటు. చంద్రబాబు, అనిత వల్లే పోలీసు వ్యవస్థ దిగజారిపోయింది. పోలీసులు ఖాళీ దుస్తుల బదులుగా.. ఎల్లో దుస్తులు వేసుకుంటున్నారు. మూడు సింహాల పోలీసులు.. మూడు పార్టీలకు తొత్తులుగా మార్చారు. కూటమి ప్రభుత్వమే పోలీసులతో తప్పులు చేయిస్తోంది.

# హైదరాబాద్‌లో పౌల్ట్రీ ఈవెంట్

అతి పెద్ద పౌల్ట్రీ ఈవెంట్‌కు హైదరాబాద్ వేదిక కానుంది. వివిధ దేశాలకు చెందిన దాదాపు 1,500 మంది ప్రతినిధులు, అంతర్జాతీయ నిపుణులు హాజరు కానున్న ఈ ఎగ్జిబిషన్‌ను నవంబర్ 25 నుంచి మూడు రోజుల పాటు హైటెక్స్‌లో నిర్వహించనున్నారు. ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సస్టెయినబుల్ ఫీడ్ సొల్యూషన్స్, ఆటోమేషన్, పౌల్ట్రీ వ్యాధులు..ఎరువుల నిర్వహణ, భవిష్యత్ ఉద్యోగావకాశాలు వంటి ముఖ్యమైన అంశాలపై ఈ ఎగ్జిబిషన్‌లో చర్చ జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు.కాగా ఈ ఈవెంట్‌కు హాజరు కావాల్సిందిగా..శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో కలిసిన పౌల్ట్రీ సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో పాటు పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్, కోశాధికారి శ్రీకాంత్‌తో పాటు చక్రధర్‌రావు, వెంకటేశ్వరరావు, కేజీ ఆనంద్, తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు కె.మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వి.నరసింహారెడ్డి, జీకే మురళి తదితరులు సీఎంను కలిశారు. వన్ నేషన్-వన్ ఎక్స్‌పో: పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ.. వికసిత్ భారత్ దిశగా, స్థిరమైన పౌల్ట్రీ భవిష్యత్తుకు బాటలు వేసేలా వన్ నేషన్-వన్ ఎక్స్‌పో అనే థీమ్‌తో 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఎగ్జిబిషన్‌లో 50 దేశాల నుంచి 500కి పైగా ఎగ్జిబిటర్స్, 40 వేలకు పైగా సందర్శకులు పాల్గొంటారన్నారు.

# సోకాల్డ్ కమ్యూనిస్టులు, అర్బన్ నక్సల్స్‌కు మోదీ చేసిన అభివృద్ధి కనిపించడం లేదా?

కాంగ్రెస్ ఏం చేసిందని ఆ ప్రభుత్వంలో భాగస్వాములయ్యారు 6 గ్యారంటీలు నెరవేర్చిందా? మేనిఫెస్టో హామీలను అమలు చేసిందా? నైతికత ఉంటే ఆ పదవులకు రాజీనామా చేసి మాట్లాడండి'అని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. 'భారత్‌ను ప్రపంచంలోనే నంబర్‌వన్ చేయడమే మా లక్ష్యం. ఆర్థిక ప్రగతిలో భారత్‌ను 4వ స్థానానికి చేర్చాం. మరి మీరు సాధించిందేమిటి? అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే.. మతతత్వం అని ముద్ర వేస్తారా? మీరు ప్రభుత్వంలో భాగస్వాములపై ఏసీల్లో కూర్చుని అమాయకులను రెచ్చగొట్టి తుపాకులు పట్టిస్తారా? మీ మాయమాటలు నమ్మి అమాయకులు అడవుల్లో తిరుగుతూ చస్తున్నారు. మోదీ అభివృద్ధిని చూసి నక్సలైట్లు లొంగిపోతున్నా... మీలో మార్పు కనిపించదా'అని ప్రశ్నించారు. గురువారం బీజేపీ కార్యాలయంలో సంజయ్ మీడియాతో మాట్లాడారు. 'కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ ఆమోదాన్ని స్వాగతిస్తున్నాం. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ఎన్నికల ముందు దుష్ప్రచారం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి దీనికి ఏం సమాధానం చెబుతారు? రాష్ట్రంలో ఆర్కే (రేవంత్‌రెడ్డి, కేటీఆర్) పాలన కొనసాగుతోంది'అని వ్యాఖ్యానించారు.

# కేటీఆర్ అండ్ కో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

పచ్చ కామెర్లు వచ్చిన వారికి లోకం అంతా పచ్చగానే కనపడుతోందని.. కేటీఆర్‌కి కూడా అలాగే ఉందని విమర్శించారు. గాంధీభవన్‌లో మీడియాతో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో ఫాం హౌస్ పాలన తప్పా.. ప్రజాపాలన ఎక్కడా చేయలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో కేబినెట్‌లో అన్ని నిర్ణయాలు జరుగుతాయని కేటీఆర్ గతంలో ఒప్పుకున్నారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబాన్ని విమర్శించడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.రేవంత్‌రెడ్డి కుటుంబంలో ఎంతమంది తమ ప్రభుత్వంలో ఉన్నారో కేటీఆర్ చెప్పాలని సవాల్ విసిరారు. కేటీఆర్ లాగా ఇంట్లో ఉన్నోళ్లందరికీ రాజకీయ పదవులను తమ ప్రభుత్వంలో ఇవ్వలేదని స్పష్టం చేశారు. కేటీఆర్ పదేళ్లు ఏం చేశారని, తెలంగాణకు తీసుకువచ్చిన పెట్టుబడులు ఏమయ్యాయని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీఆర్ అండ్ కో తెలంగాణకు మంచి చేయరని... తాము చేస్తుంటే అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. వ్యాపారవేత్తలను కేటీఆర్ బెదిరించారని ఆరోపించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని ఓడగొట్టినా కేటీఆర్‌కు బుద్ధి మారలేదని ఎద్దేవా చేశారు. చివరికి జూబ్లీహిల్స్‌లో ఓడగొట్టినా కేటీఆర్ మారడం లేదని విమర్శలు చేశారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.

# 15 ఆస్పత్రుల్లో ఎన్ఆర్సీల ఏర్పాటు

రాష్ట్రంలోని 15 ప్రధాన ప్రభుత్వాసుపత్రుల్లో త్వరలో న్యూ ట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్లు(ఎన్ఆర్సీ) ఏర్పాటు చేయనున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన జారీచేశారు. ఈ కేంద్రాల ద్వారా ఐదేళ్లలోపు చిన్నారులకు వైద్య, పోషకాహార సేవలందుతాయన్నారు. 15 ఎన్ఆర్సీల్లో 11 గిరిజన ప్రాంతాల్లో వస్తాయని పేర్కొన్నారు. వీటన్నింటిలో చిన్నారుల కోసం 115 పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 21 ఎన్ఆర్సీలు ఉన్నాయని, వాటిల్లో 340 పడకలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. గ్రామాల్లోని ఆశా, ఏఎన్ఎంలు అందించే సమాచారంతో పీహెచ్‌సీ వైద్యులు చిన్నారులకు పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసిన తర్వాత ఎన్ఆర్సీ కేంద్రాలకు పంపిస్తారని పేర్కొన్నారు.

# సత్యసాయిబాబా స్ఫూర్తితో గిరిజన మహిళల సంక్షేమం

వారు సొంత కాళ్లపై నిలబడేలా చేస్తే మొత్తం గిరిజన సమాజాన్ని వారు ముందుండి నడిపిస్తారని సీఎం తెలిపారు. ఈ పథకం కేవలం సంక్షేమం మాత్రమే కాదన్నారు. దేశ నిర్మాణానికి ఒక ముందడుగు అన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే మాటకు నిదర్శనమని అభివర్ణించారు.శ్రీ సత్యసాయిబాబా సిద్ధాంతాన్ని ప్రపంచంతో పంచుకుందామని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్రతి భక్తులు శాంతికి ప్రతినిధి కావాలని, ప్రి ఇల్లు సేవకు కేంద్రం కావాలని, ప్రతి భూభాగం సత్యం, శాంతి, అహింసలకు వేదిక కావాలని ఆకాంక్షించారు. ఈ ఐదు సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యపరచాలన్నారు. బాబా మనకిచ్చిన సిద్ధాంతాన్ని ప్రచారం చేయడమంటే ఆయన ఆశయాల సాకారానికి పని చేయడమేనని స్పష్టం చేశారు. ప్రపంచంలో శాంతి, సంతోషం నెలకొనాలనే ఆయన ఆకాంక్షలనె నెరవేరుద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.సత్యసాయిబాబా మానవత్వానికి నిదర్శనంగా సీఎం చంద్రబాబు ఒక సంఘటనను ప్రస్తావించారు. తెలంగాణ, ఏపీ, తమిళనాడుల్లో సత్యసాయిబాబా మేజర్ నీటి ప్రాజెక్టులను చేపట్టారన్నారు. అనంతపురం, మహబూబ్ నగర్ ప్రాంతాల్లో నీటి కొరతను తీర్చేందుకు ప్రాజెక్టును చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. పనులను పూర్తి చేయడానికి ఒకానొక సందర్భంలో ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలనుకున్నారన్నారు. విషయం తెలుసుకున్న భక్తులు బాబా వద్దకు చేరుకొని విరాళాలను ఇవ్వడంతో ప్రాజెక్టు ఊపందుకుందన్నారు. అది సత్యసాయిబాబాకు మానవత్వం పట్ల ఉన్న నిబద్ధతను సూచిస్తుందన్నారు.?సత్యసాయి సన్నిధిలో కోటీశ్వరుల పిల్లలు పేదలకు సేవ చేయడం తన కళ్లారా చూశానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అలా సేవా భావాన్ని అలవరచుకునేందుకు వారి తల్లిదండ్రులు పంపడం నిజంగా గొప్ప విషయమన్నారు. సత్యసాయి సన్నిధిలో ఎటువంటి బేధభావాలకు తావులేదన్నారు. 140 దేశాల్లో 2వేలకు పైగా శాఖలతో రిజిస్టర్ అయిన సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ కు 7.50 లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారని వెల్లడించారు.?ఆంధ్రప్రదేశ్‌లో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో అభివృద్ధి చేస్తున్న వైద్య కళాశాలలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలోనే, ప్రభుత్వ పర్యవేక్షణలోనే కొనసాగుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కళాశాలల ఏర్పాటు విద్యార్థులు, ప్రజల ప్రయోజనాల కోసమేనని, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తేల్చిచెప్పారు. రాష్ట్ర సచివాలయం నుంచి సీఎం చంద్రబాబు.. వైద్య, ఆరోగ్య సేవలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య కళాశాలల అభివృద్ధి, యూనివర్సల్ హెల్త్ స్కీమ్, కుప్పంలో తలపెట్టిన 'సంజీవని' ఆరోగ్య ప్రాజెక్టు వంటి కీలక అంశాలపై ఆయన చర్చించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందులలో కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల పురోగతిపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. టెండర్ల ప్రక్రియ వచ్చే నెల నాటికి పూర్తవుతుందని అధికారులు తెలపగా, పనులను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యుత్తమ వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఈ కళాశాలల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.ప్రతి వైద్య కళాశాలకు 50 ఎకరాల భూమి కేటాయించామని, అందులో 25 ఎకరాల్లో మెడికల్ కాలేజీ, ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని సీఎం వివరించారు. మిగిలిన 25 ఎకరాల్లో పారామెడికల్, నర్సింగ్, డెంటల్ కేర్, వెల్‌నెస్ సెంటర్లు, ఆయుర్వేద, యోగా కేంద్రాలు వంటి అనుబంధ సేవలను అభివృద్ధి చేయాలని నిర్దేశించారు. ఈ కళాశాలలు, ఆసుపత్రులు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు, నీతి ఆయోగ్ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని స్పష్టం చేశారు.కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్న 'సంజీవని' ప్రాజెక్టుపై సీఎం ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ ప్రాజెక్టులోని 'డిజినెర్వ్ సెంటర్' ప్రజారోగ్య రంగంలో ఒక గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి వ్యక్తి ఆరోగ్య రికార్డులను డిజిటలైజేషన్ చేయడం ద్వారా వారి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఇప్పటికే కుప్పంలో 49,000 మంది ఆరోగ్య సమాచారాన్ని సేకరించామని, 2026 జనవరి 1 నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఈ ప్రాజెక్టును విస్తరిస్తామని వెల్లడించారు.

# ఈ నెల 29న దీక్షా దివస్ ఘనంగా నిర్వహించాలి

పార్టీ అధినేత కేసీఆర్ 'తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ సచ్చుడో' అనే గొప్ప త్యాగ నిరతితో దీక్షను చేపట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రలో ఘనమైన ఈ ఘట్టాన్ని పురస్కరించుకొని దీక్షా దివస్‌ను పెద్ద ఎత్తున నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి ఆయన ఈరోజు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జిల్లా అధ్యక్షులు, పార్టీ జనరల్ బాడీ సభ్యులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, దీక్షా దివస్ నిర్వహణకు సంబంధించిన మార్గదర్శనం చేశారు.దీక్షా దివస్ నిర్వహణకు ముందుగా, ఈ నెల 26వ తేదీన అన్ని జిల్లాల పార్టీ కేంద్రాల్లో ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాలు నిర్వహించుకోవాలని కేటీఆర్ సూచించారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు సహా ఇతర కీలక నాయకులందరినీ ఆహ్వానించాలని ఆయన ఆదేశించారు. ఈ సన్నాహక సమావేశాల ముఖ్య ఉద్దేశం, నవంబర్ 29న పార్టీ ఘనంగా నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. నవంబర్ 29న జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని అన్ని జిల్లా కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లోనే నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఒక రోజు ముందుగా, అంటే 28వ తేదీ సాయంత్రంలోగా జిల్లా కేంద్రాలు, పట్టణాలను బ్యానర్లు, ఫ్లెక్సీలతో అలంకరణ పూర్తి చేయాలని.. పార్టీ కార్యాలయం ప్రాంగణాన్ని కూడా సుందరంగా అలంకరించాలని సూచించారు. జిల్లాలోని ముఖ్య నాయకులందరికీ ప్రత్యేకంగా సమాచారం అందించి, కనీసం 1000 మంది కీలక పార్టీ నేతలతో ఈ సమావేశాన్ని నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. మొదటగా తెలంగాణ తల్లికి, అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన తర్వాత, కార్యక్రమం ప్రారంభానికి గుర్తుగా కేసీఆర్ భారీ కటౌట్‌కు పాలాభిషేకం చేయాలని కేటీఆర్ సూచించారు. దీక్షా దివస్ సందర్భంగా జరిగిన అనేక కీలక సంఘటనలు, వార్తలు, పరిణామాల సమాహారంతో కూడిన ఫోటో ప్రదర్శనను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఫోటోలను పార్టీ కేంద్ర కార్యాలయం జిల్లాకు పంపిస్తుందని.. వీటితో పాటు, స్థానిక జిల్లాల్లో దీక్షా దివస్ సందర్భంగా జరిగిన సంఘటనల ఫోటోలు, వార్తా కవరేజ్ క్లిప్పింగ్‌లతో మరొక ఉప విభాగాన్ని కూడా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. కేవలం రాజకీయ ఉపన్యాసాలు కాకుండా, ఆనాటి ఉద్యమ స్మృతులను, ముఖ్యంగా దీక్షా దివస్ వివరాలను అందించేలా మాట్లాడే వక్తలను ఆహ్వానించాలని, వారి సమయాన్ని ఇప్పుడే నిర్ధారించుకోవాలని కేటీఆర్ సూచించారు. దీక్షా దివస్ రోజున పండ్ల పంపిణీ, వీలుంటే అన్నదానం లాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టవచ్చన్నారు. హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో ప్రత్యేకంగా పండ్ల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే, పార్టీ యూత్ మరియు విద్యార్థి విభాగం తరఫున ప్రతి యూనివర్సిటీలో దీక్షా దివస్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా వారు దీక్షా దివస్ పేరుతో, కేసీఆర్ చిత్రంతో కూడిన ప్రత్యేక టీ-షర్టులను ధరించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఫార్ములా ఈ రేస్ లో భారీగా అవినీతి జరిగిందని ఏసీబీ నివేదిక తేల్చింది. ఈ రేస్ నిర్వహించాలన్నది అప్పటి మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సొంత నిర్ణయమేనని వెల్లడించింది. రేస్ నిర్వహణలో క్విడ్ ప్రో కో జరిగిందని, ఏస్ నెక్స్ జెన్ కంపెనీ ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో బీఆర్ఎస్ పార్టీకి రూ.44 కోట్లు ముట్టజెప్పిందని సెప్టెంబర్ 9న ప్రభుత్వానికి సమర్పించిన తుది నివేదికలో ఏసీబీ పేర్కొంది. ఈ అక్రమ వ్యవహారంపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అరవింద్ కుమార్, ఏ3 గా బిఎల్ఎన్ రెడ్డి, ఏ4గా, ఏ5లుగా ఎఫ్ఈవో ప్రతినిధులను చేర్చింది.ప్రభుత్వ అనుమతులు లేకుండానే ప్రైవేట్ డిస్కషన్లతో రేస్ నిర్వహించారని ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. ఈ రేస్ ప్రమోటర్ గా వ్యవహరించిన ఏస్ నెక్స్ జెన్ కంపెనీ ట్రైపార్టీ అగ్రిమెంట్ కు ముందే.. అంటే 2022 ఏప్రిల్, అక్టోబర్ నెలలో బీఆర్ఎస్ పార్టీకి రూ.44 కోట్లు ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో విరాళం ఇచ్చిందని తెలిపింది. ఆ తర్వాతే ఈ కంపెనీకి ఈ రేస్ ప్రమోటర్ గా ప్రభుత్వం అవకాశం కల్పించిందని పేర్కొంది. గవర్నర్ సంతకం లేకుండా, ఆర్థిక శాఖ ముందస్తు అనుమతి లేకుండానే అప్పటి ఐఏఎస్ అరవింద్ కుమార్ ఈ రేస్ కాంట్రాక్టులకు ఆమోదముద్ర వేశారని ఏసీబీ విచారణలో వెల్లడైంది.2023 అక్టోబర్ 9 నుండి డిసెంబర్ 4 వరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని గుర్తు చేస్తూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో రూ.10 కోట్ల కంటే ఎక్కువ నిధులు చెల్లించాల్సి వస్తే ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలని ఏసీబీ పేర్కొంది. అయితే, ఈ రేస్ నిర్వహణకు సంబంధించి ఈ నిబంధనను పాటించలేదని, అప్పటి సీఎస్ తో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ కు కూడా ముందస్తు సమాచారం ఇవ్వలేదని ఏసీబీ తన నివేదికలో వెల్లడించింది.

# వాటి పరిష్కారం కోసం కమిటీ సమాలోచనలు చేసింది.

నారాయణ స్పష్టం చేశారు. ఈమేరకు ఈ రోజు ఉదయం జరిగిన సీఆర్డీఏ సమావేశంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కార్యాలయంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ల త్రిసభ్య కమిటీ సమావేశమైంది.ఈ సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారులతో పాటు రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు లేవనెత్తిన పలు అంశాలపై చర్చ జరిగింది. వాటి పరిష్కారం కోసం కమిటీ సమాలోచనలు చేసింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరగదని చెప్పారు. ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ కారణంగా అమరావతిలో అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని చెప్పారు. రాజధానిలో పెండింగ్ లో ఉన్న జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ కంఠాలు, లంక భూముల సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అసైన్డ్ భూములను అమ్ముకోకుండా జగన్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. రాజధాని ప్రాంతంలోని అసైన్డ్ భూములకు మిగతా అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉందని మంత్రి గుర్తు చేశారు. ఈ సమస్యను మూడు నెలల్లో పరిష్కరిస్తామని చెప్పారు. భూములు ఇచ్చిన రైతుల్లో 90 శాతం మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని, మరో 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. అమరావతి రాజధాని ప్రాంతంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ పర్యటించారు. శనివారం పర్యటనలో భాగంగా రాజధానిని 16 వ నంబర్ జాతీయ రహదారికి అనుసంధానం చేయడంలో కీలకమైన సీడ్ యాక్సిస్ రోడ్డు పనులను పరిశీలించారు.కొండవీటి వాగు, గుంటూరు చానెల్, బకింగ్ హామ్ కెనాల్స్ పై బ్రిడ్జి నిర్మాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీడ్ యాక్సిస్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా కొండవీటి వాగు ఎత్తిపోతల దగ్గర స్టీల్ బ్రిడ్జి నిర్మాణం వేగవంతం చేయాలని సూచించారు. రహదారులను వేగంగా అభివృద్ధి చేసి రాజధానిలో కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందన్నారు. మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ పనులను చేపడుతోందని తెలిపారు. గతంలో పెనుమాక, ఉండవల్లిలో ల్యాండ్ పూలింగ్ కు కొంత భూమి ఇవ్వకపోవడంతో నిలిచిన రోడ్డు పనులు నిలిచాయన్నారు.

# కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కుల పరిరక్షణలో ఇంత నిర్లక్ష్యమా?

అంటూ సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. జస్టిస్ బ్రిజేష్‌కుమార్ నేతృత్వంలో జస్టిస్ రామ్మోహన్‌రెడ్డి, జస్టిస్ తాళపత్ర సభ్యులుగా ఉన్న కేడబ్ల్యూడీటీ-2 (కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్)లో.. కృష్ణా జలాలపై ఏపీ హక్కులను పరిరక్షించడం, ప్రయోజనాలను కాపాడటంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని, పేలవమైన వాదనలు వినిపిస్తోందని మండిపడ్డారు.కేడబ్ల్యూడీటీ-2లో రాష్ట్ర ప్రభుత్వం తరుఫున అనిల్‌కుమార్(ఏకే) గోయల్ దాఖలు చేసిన అఫిడువిట్.. తెలంగాణ ప్రభుత్వ సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసినప్పుడు, ఏకే గోయల్ ఇచ్చిన సమాధానాలే అందుకు నిదర్శనమని ధ్వజమెత్తారు. అంతర్రాష్ట్ర నదీ జల వివాదాల చట్టం-1956 సెక్షన్-6(2) ప్రకారం బచావత్ ట్రిబ్యునల్ (కేడబ్ల్యూడీటీ-1) అవార్డు సుప్రీంకోర్టు డిక్రీతో సమానమని.. దాన్ని పునఃసుమీక్షించడం చట్టవిరుద్ధమని.. ఇదే అంశాన్ని కేడబ్ల్యూడీటీ-2 కేంద్రానికి ఇచ్చిన తుది నివేదికలో స్పష్టం చేసిందని గుర్తుచేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం విభజిత ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా నదులపై ఉన్న ప్రాజెక్టులకు ట్రిబ్యునళ్లు చేసిన నీటి కేటాయింపులు యథాతథంగా కొనసాగుతాయని స్పష్టంగా పేర్కొందన్నారు.కేడబ్ల్యూడీటీ-2కు 2023 అక్టోబరు 6న కేంద్ర జల్ శక్తి శాఖ జారీ చేసిన అదనపు విధి విధానాలు (టీవోఆర్) చట్టవిరుద్ధమని.. అందుకే వాటిని సవాల్ చేస్తూ నాడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిందని గుర్తు చేశారు. ఈ కేసులో టీడీపీ కూటమి ప్రభుత్వం సమర్థంగా వాదనలు వినిపించకపోవడం వల్లే.. కేంద్రం జారీ చేసిన అదనపు విధి విధానాల ప్రకారం విచారణ చేయాలని, తమ తీర్పునకు అనుగుణంగా తుది నిర్ణయం ఉంటుందని సుప్రీంకోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసిందన్నారు.ఇప్పటికైనా మేల్కొని రాష్ట్ర హక్కులను పరిరక్షించేలా.. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేలా తుది వాదనలు వినిపించటానికి చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబుకు వైఎస్ జగన్ హితవు పలికారు. ఈ మేరకు చంద్రబాబుకు ఆయన శుక్రవారం లేఖ రాశారు. తొమ్మిది పేజీలతో కూడిన ఆ లేఖను తన 'ఎక్స్' ఖాతాలో వైఎస్ జగన్ పోస్టు చేశారు. అందులో ఆయన ఏమన్నారంటే..

బచావత్ ట్రిబ్యునల్ అవార్డు సుప్రీం కోర్టు డిక్రీతో సమానం..

అంతర్రాష్ట్ర నదీ జల వివాదాల చట్టం 1956లో సెక్షన్-6(2) బచావత్ ట్రిబ్యునల్(కేడబ్ల్యూడీటీ-1) అవార్డు సుప్రీంకోర్టు డిక్రీతో సమానం. దాన్ని పునఃసుమీక్షించడం చట్ట విరుద్ధమని కేడబ్ల్యూడీటీ-2 కూడా అభిప్రాయపడింది. అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం అక్టోబరు 6, 2023న జారీ చేసిన అదనపు విధి విధానాలకు అనుగుణంగా, కేడబ్ల్యూడీటీ-1 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నికర జలాలు 811 టీఎంసీలు(75% లభ్యత) పునఃపంపిణీ చేయడం, కేడబ్ల్యూడీటీ-2 కేటాయించిన మిగులు జలాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు పంపిణీ చేయడంపై కేడబ్ల్యూడీటీ-2 విచారణ కొనసాగిస్తోంది.దీనిపై కేడబ్ల్యూడీటీ-2 ఎదుట గత సెప్టెంబరు 23, 24వ తేదీల్లో తుది వాదనలు కొనసాగాయి. కృష్ణా జలాల్లో కచ్చితంగా 763 టీఎంసీల నీరు కేటాయించాలని డిమాండ్ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం.. అదే వాదనను కేడబ్ల్యూడీటీ-2 ఎదుట బలంగా వినిపిస్తోంది. అదే కనుక జరిగితే ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం జరిగినట్లే. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తుది వాదనలు వినిపించే అవకాశం ఉంది కాబట్టి.. ఇప్పుడు కేడబ్ల్యూడీటీ-2 ఎదుట రాష్ట్రం తరఫున చంద్రబాబు సర్కారు వినిపిస్తున్న వాదనలు ఆందోళన కలిగిస్తున్నాయి.

# అపోహలు నమ్మొద్దు.. ఆరు నెలల్లో పరిష్కరిస్తాం

సూచనల మేరకు రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కమిటీ వేయడం జరిగిందన్నారు. అయితే భూవివాదాల కారణంగా పనుల్లో జాప్యం ఏర్పడుతుందన్నారు. కొందరు తమవి కాని భూములను తమవిగా పేర్కొంటూ సమస్యలకు కారణమవుతున్నారన్నారు. వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. వివాదాస్పద భూముల్లో 20 ఎకరాలు కుటుంబపరమైనవి కాగా, మరో 45 ఎకరాలు సీఆర్డీఏ పరిధిలోకి వస్తాయన్నారు. వాటిని సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ తో కలిసి ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే రాజధాని పరిధిలో 90 శాతానికి పైగా కుటుంబాలకు ప్లాట్లను కేటాయించామని వెల్లడించారు.రాజధాని పరిధిలోని 25 గ్రామాలను డెవలప్ చేసేందుకు ఐదు సంస్థలకు కాంట్రాక్టును ఇవ్వనున్నామన్నారు. ఆయా గ్రామాల్లో నీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరద నీటి పైపులైన్లు, రోడ్లు, శానిటేషన్, వీధి దీపాల వంటి ఆధారంగా జరిపే డీపీఆర్ సమర్పించాలని ఆయా సంస్థలను ఆదేశించామన్నారు. డిసెంబర్ 15 నుంచి 30 లోపు ఫైనల్ డీపీఆర్ రూపొందించి ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ప్రభుత్వం ఆమోదిస్తే వచ్చే ఏడాది జనవరి 1 నుంచి పనులు ప్రారంభమవుతాయన్నారు. జూన్ నాటికి ఆరు నెలల్లో నిర్దేశిత పనులు పూర్తవుతాయని చెప్పుకొచ్చారు. ఎన్సీసీ సంస్థకు 4, ఆర్వీఆర్ కు 3, మేఘాకు 13, బీఎస్ఆర్ కు 5, ఎల్ అండ్ టీకి 5 గ్రామాలను కేటాయించడం జరిగిందని వెల్లడించారు.సీఎం చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో అమరావతి రాజధాని నిర్మాణానికికి 58రోజుల్లో 34వేల ఎకరాలు ఇచ్చిన రైతుల నమ్మకాన్ని వమ్ము చేయమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఆరు నెలల్లో రాజధాని రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ప్రతిరోజూ ప్లాట్ల రిజిస్ట్రేషన్లు అవుతున్నాయన్నారు. ప్లాట్ల అలాట్మెంట్ కూడా జరుగుతోందని తెలియజేశారు. 719 ఎకరాలను ఇంకా కేటాయించాల్సి ఉందన్నారు. అందుకోసం ఉండవల్లి లేఅవుట్ రూపొందించామన్నారు. నవంబరు 27 లేవుట్ పై అభిప్రాయ సేకరణ పూర్తవుతుందన్నారు. అది అవ్వగానే ప్లాట్లు అలాట్ చేస్తారని వెల్లడించారు. తొలుత వాటిలో 320 ఎకరాల ప్లాట్ల అలాట్మెంట్ పూర్తవుతుందని ప్రకటించారు. ఒకరిద్దరు తమ స్వార్థం కోసం చెప్పే మాటలు నమ్మొద్దని ప్రజలను కోరారు.రాజధాని రైతుల సమస్యలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన కమిటీ భేటీ అయ్యింది. ముగ్గురు సభ్యులతో కమిటీని సీఎం నియమించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నేతృత్వంలో రాయపూడి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయంలో సమావేశం జరుగగా.. రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాజధాని కోసం 30 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారన్నారు. ఇంత మంది రైతులు ఉన్నప్పుడు అనుకున్నంత వేగంగా అన్నీ జరగవని చెప్పుకొచ్చారు. 700 ఎకరాల భూమిలో రైతులకు సమస్యలు ఉన్నాయని.. వీటిలో వివిధ కారణాలతో సమస్యలు వచ్చాయని తెలిపారు.సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలని భేటీలో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా జరీబు ల్యాండ్ సమస్యల విషయంలో నిజమైన జరీబు రైతులకు న్యాయం చేస్తామని వెల్లడించారు. దీనిలో కూడా 180 ఎకరాల్లో మాత్రమే సమస్య వచ్చిందని.. 30 రోజుల్లో నిజనిర్ధారణ చేసి పరిష్కారం చేస్తామని కేంద్రమంత్రి తెలిపారు.గ్రామకంఠాల విషయంలో గైడ్ లైన్స్ పాటించకుండా చేసినందు వల్ల 36 ఎకరాల్లో సమస్యలు వచ్చాయని కేంద్రమంత్రి వివరించారు. గ్రామ కంఠాలలో ఎవ్వరికైనా ఎక్కువ ఇచ్చినట్టు గుర్తిస్తే వాటిపై రీ సర్వే చేస్తామన్నారు. 30 రోజుల్లో అడిషనల్ కమిషనర్ రిపోర్ట్ తీసుకొని పరిష్కరిస్తామన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో, జగన్ వచ్చాక లంక భూముల విషయంలో కోర్టు చిక్కులు ఏర్పడ్డాయని అన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో అమ్ముకునే అవకాశం ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం కుదరదని చెప్పడంతో ఇబ్బందులు వచ్చాయన్నారు90 శాతం మందికిపైగా రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చేసినట్లు తెలిపారు. గ్రామాల వారీగా అభివృద్ధికి 20 రోజుల్లో 25 గ్రామాలకు డీపీఆర్ సిద్ధం చేస్తామన్నారు. 2026 జూన్ నాటికి గ్రామాల్లో మౌలికవసతులను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. లే ఔట్‌లు ఇచ్చిన చోట సరిహద్దు రాళ్ళుపోయాయన్నారు.

# గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికే స్వామిత్వ కార్యక్రమం

*రాష్ట్రంలో 5846 గ్రామాల్లో స్వామిత్వ కార్యక్రమం*
*ఈ కార్యక్రమం అమలులో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో 4వ స్థానంలో ఉండటం అభినందనీయం*
*స్వామిత్వ సర్వే రికార్డు శాశ్వతం, దీని వల్ల భవిష్యత్తులో భూవివాదాలకు తావుండదు*
*ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ 18 నెలల్లోనే అమలు చేస్తున్నాం*
*సింగరాయకొండ మండలం మూలగుంటపాడులో స్వామిత్వ గ్రామ సభలో పాల్గొన్న మంత్రి డీఎస్ బీవీ స్వామి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య*

గాయత్రి వార్తలు






స్వామిత్వ సర్వేతో గ్రామాలలోని భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం సింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన స్వమిత్వ ప్రత్యేక గ్రామ సభలో మంత్రి . డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, మాల కార్పోరేషన్ చైర్మన్ డా. విజయకుమార్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...రీ సర్వే చేసి గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను తగ్గించాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం స్వమిత్వ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో 5846 గ్రామాల్లో స్వమిత్వ కార్యక్రమం చేపట్టగా, ఇప్పటికి 4440 గ్రామాల్లో పూర్తీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అమలులో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో 4వ స్థానంలో ఉండటం జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సింగరాయకొండ మండలంలో 5 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తీ చేశారన్నారు. ఈ రీ సర్వే వలన గ్రామాలలోని భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. స్వామిత్వ సర్వే ద్వారా రెవిన్యూ సిబ్బంది తయారు చేసే రికార్డు శాశ్వతమైనదని, భవిష్యత్తు కాలంలో ఎలాంటి భూవివాదాలకు తావుండదని అన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో భాగస్వాములు అయి సహకరించినందుకు గ్రామ ప్రజలకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ ని నెరవేరుస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంతో పనిచేస్తున్నదన్నారు. గత ప్రభుత్వ కాలంలో అన్నా క్యాంటిన్ లను మూసి వేయడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన తరువాత తిరిగి అన్నా క్యాంటిన్లను తెరిపించడం జరిగిందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం క్రింద ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే అంత మందికి ఆర్థిక సహాయం అందించడం జరుగుచున్నదన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఇప్పటికే రూ.14 వేలు ఇవ్వడం జరిగిందని, మిగిలిన రూ.6 వేలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, పేదల సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని మంత్రి తెలిపారు.
రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ... స్థిరాస్తి వివాదాలను పరిష్కరించి హక్కులను స్పష్టం చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు మూలగుంటపాడు గ్రామంలో 108 సర్వే నెంబర్ విషయంలో నెలకొన్న సమస్యకు ఈ పథకంలో భాగంగా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. యజమానులకు భూములపై స్పష్టమైన హక్కులను కల్పించామన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలంటే స్థిరాస్తికి సంబంధించిన వివరాలు సమగ్రంగా ఉండాలని, ఈ దిశగానే ప్రజలకు ఉపయోగపడేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. భూ ఆక్రమణలు తొలగించి యజమానులకు పూర్తిస్థాయి హక్కులు కల్పించడానికి ప్రభుత్వం దృష్టి సారించింది అన్నారు.

# మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆదాయం రూ11,67,843

గాయత్రి వార్తలు



వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ లో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకొన్నారు.ఈ శనివారం భక్తులద్వారావివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం 11,67,843రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయకార్యనిర్వాహనాదికారిఎస్.చంద్రశేఖర్ తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 6,850రూ,కుంకుమార్చన ద్వారా రూ18,200లు , తలనీలాలద్వారా రూ 28,975 లు,వాహన పూజలద్వారా రూ.2,160లు , ప్రత్యేక దర్శనం ద్వారా రూ.2,40,200లు , స్థల పురాణం ద్వారా రూ.1,000లు,రూముఅద్దెలు ద్వారా రూ.35,910లు , కవర్లు ద్వారా రూ.10,500లు, లడ్డూ ప్రసాదం ద్వారా రూ2,54,025లు,అన్న ప్రసాదముద్వారా రూ 5,65,023రూపాయలు, వివాహముల ద్వారా 5,000రూపాయలు మొత్తం 11,67,843రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమీషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు.

# పార్టీని వార్డు స్థాయిలో శక్తివంతం చేద్దాంఅంజూరు తారక శ్రీనివాసుల పిలుపు

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:రిపోర్టర్: రంజిత్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం మనందరి బాధ్యత అని వైఎస్ఆర్ సీనియర్ నాయకులు, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక్ శ్రీనివాసులు అన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, అలాగే మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తి పట్టణం 1 నుంచి 8వ వరకు వార్డులలో పార్టీ శ్రేణులతో తారక్ శ్రీనివాసులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ప్రతి వార్డులో 15 కమిటీలు, ప్రతి కమిటీలో 9 మంది సభ్యులతో బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని జీర్ణోజ్జీవితం చేయాలని నాయకులకు సూచనలు అందజేశారు. పట్టణంలోని మొత్తం 35 వార్డుల్లో కూడా ఇలాంటి కమిటీలు నెలాఖరుకల్లా పూర్తి చేయాలని ఆయన సూచించారు.పేదలకు అండగా ఉండే పార్టీ, బడుగు బలహీనవర్గాలకు భరోసా ఇచ్చే పార్టీ, మైనారిటీల శ్రేయస్సుకు కట్టుబడి ఉండే పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ మాత్రమేనని ఈ సందర్భంగా తారక్ శ్రీనివాసులు గుర్తుచేశారు. ప్రతి కుటుంబానికి పథకాల రూపంలో అండగా నిలిచిన జగన్మోహన్ రెడ్డి గారికి బాసటగా నిలవడం ప్రతి కార్యకర్త బాధ్యత అని తెలిపారు.మహిళా విభాగాలు, విద్యార్థి విభాగాలు, యువజన విభాగాలు, మైనారిటీ విభాగాలు, బూత్ కమిటీలు, వాలంటరీ కమిటీలు, సోషియల్ మీడియా కమిటీలు ఇవన్నీ కూడా ఈ నెలాఖరుకల్లా పూర్తి కావాలని నాయకులను, కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చంద్రరాజు, పసల రమణయ్య, పసల సుమతి, శ్రీహరి సురేష్, పఠాన్ ఫరీద్, మునికృష్ణారెడ్డి,



పసల కిష్టయ్య, కాయ్యూరి ఈశ్వరయ్య, కామి వెంకటేశ్వర్లు, యుగంధర్ రెడ్డి, సుధాకర్, రమేష్, డాక్టర్ శివశంకర్, సి.ఆర్.డి ప్రభాకర్, నాగమ్మ, రాజా, పత్తి మణి, శరవణ, ఆవుల శ్రీనివాసులు, వల్లం గోపి, గాండ్ల ప్రకాష్, భాస్కర్ ముదిరాజ్, కమలాకర్, షేక్ అస్లాం, జయశంకర్, సుబాష్, రామచంద్రయ్య, బాల, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధిత కుటుంబానికి అండగా నిలిచినా రీచ్ గ్లోబల్ ఫౌండేషన్

శ్రీకాళహస్తి, నవంబర్ 22, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



కిడ్నీ సంబంధిత తీవ్ర వ్యాధితో కుటుంబం దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్న శ్రీకాళహస్తి తెలుగుగంగ కాలనీకి చెందిన రేవతి కుటుంబానికి రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చేయూతగా నిలిచింది. జీవనోపాధి పూర్తిగా కోల్పోయిన ఈ కుటుంబానికి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల అందించిన సహాయం స్థానికంగా ప్రశంసలు పొందుతోంది.రేవతి భర్త మధు రెండు కిడ్నీలు పనిచేయక మంచాన పడిపోవడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంది. ఈ విషయం తిరుపతి జిల్లా పంచాయితీ అధికారి సుశీలాదేవి దృష్టికి రావడంతో, ఆమె ద్వారా తెలుసుకున్న డాక్టర్ రమేష్ నాథ్ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు.జీవనోపాధి కోసం రేవతి స్వయంగా ఇడ్లీ-దోసె అంగడి ప్రారంభించేందుకు కావలసిన స్టవ్, ఇడ్లీ కుండలు, దోసెల పెనం, పప్పులు, బియ్యం, మసాలా దినుసులు, అలాగే నెలరోజులకు సరిపడిన వంట సామాగ్రిని ఫౌండేషన్ తరపున అందించారు.సహాయం అందుకున్న రేవతి కుటుంబం డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల మరియు సమాచారం అందించిన అధికారి సుశీలాదేవికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ మొర్రిమేకల దేవరాజులు, సమగ్ర శిక్ష జిల్లా అధికారి డాక్టర్ సుధాకర్ నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో మైనారిటీల ఐక్యతతో చెంచయ్య నాయుడుకు ప్రత్యేక గౌరవం

శ్రీకాళహస్తి, నవంబర్ 22, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తి పీ.ఆర్. గెస్ట్ హౌస్‌లో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు కు శ్రీకాళహస్తి ముస్లిం సహోదరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ కి శాలువా కప్పి, స్వీటు తినిపిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్‌గా మహమ్మద్ షఫీ నియమితులైనందుకు చైర్మన్ చెంచయ్య నాయుడు , అలాగే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మైనారిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మైనారిటీలకు న్యాయం జరుగుతున్నందుకు సంతోషం వ్యక్తమవుతోంది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాదర్ భాష, ముస్లిం నాయకులు ఖలీల్ భాషా, జహీర్ అహ్మద్, మీర్జా, సి.ఎస్. మస్తాన్, ఐటీడీపీ నాయకులు ఖాదర్, షఫీ, మహమ్మద్ రఫీ, నయీమ్, అల్లబక్షు, ఫుజైల్, సోహైల్, ఆఫ్రిద్, అల్ల బాకష్, ఫకృద్దీన్, టౌన్ ఇర్ఫాన్, బ్యాంక్ డైరెక్టర్ దొరబాబు, మాజీ వైస్ చైర్మన్ మిన్నల రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాదాల పోర్ట్‌లో నాణ్యత తనిఖీ చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ సూచనలు

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తులకు అందజేస్తున్న ప్రసాదాల నాణ్యతను పరిశీలిస్తూ పాలకమండలి చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆలయంలోని ప్రసాదాల పోర్టును సందర్శించిన చైర్మన్, అక్కడి సిబ్బందితో ప్రతీ అంశాన్ని స్వయంగా పరిశీలించారు.ప్రసాదాల్లో తూకం తగ్గకుండా, నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా భక్తులకు అందించాలని చైర్మన్ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భక్తుల విశ్వాసానికి ఏమాత్రం భంగం కలగకుండా నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అలాగే ప్రసాదాలు తయారు చేసే ప్రదేశాన్ని పరిశీలించిన చైర్మన్ సాయి ప్రసాద్, అక్కడి పరిశుభ్రత, హైజిన్, శుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపి అవసరమైన మార్గదర్శకాలు అందజేశారు.దేవస్థానం సేవలు మరింత మెరుగుపడేలా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని చైర్మన్ పేర్కొన్నారు.

# మైనార్టీ నాయకుడు ఆధ్వర్యంలో చైర్మన్ చెంచయ్య నాయుడు కి ప్రత్యేక గౌరవం

శ్రీకాళహస్తి, గాయత్రీ వార్తలు :రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తి పట్టణంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు కు , పట్టణ మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. మైనారిటీ నాయకుల సమక్షంలో జరిగిన ఈ సత్కార కార్యక్రమంలో స్థానికంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాదర్ బాషా, పార్లమెంట్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి జీలాని బాషా, నాయకులు చాన్ బాషా, కరీం, బ్యాంకు షాజహాన్, ఆరిఫ్, ముజీబ్, సర్దార్ చాన్, జాకీర్, నూర్ తదితరులు పాల్గొని చైర్మన్ చెంచయ్య నాయుడు ని అభినందించారు.స్థానిక మైనారిటీ కార్యకర్తలు చెంచయ్య నాయుడు ప్రజాహిత నిర్ణయాలను ప్రశంసిస్తూ తమ మద్దతు వ్యక్తం చేశారు.

# కార్పొరేట్లకే లాభం, కార్మికులకు నష్టంయ లేబర్ కోడ్లను వ్యతిరేకించిన సీఐటీయూ

శ్రీకాళహస్తి, గాయత్రీ వార్తలు :రిపోర్టర్ : రంజిత్




కార్మిక వర్గాల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే నిలుపుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఇన్నాళ్ళూ కార్మిక సంఘాల ఒత్తిడితో లేబర్ కోడ్ల అమలులో జాప్యం చేసిన మోడీ సర్కార్ బీహార్ ఎన్నికల్లో విజయం సాధించిన తక్షణమే ఆచరణలో తీసుకొచ్చిందని పుల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమల్లోకి తెస్తే కార్మికులు సమ్మె హక్కుతోపాటు అనేక ప్రయోజ నాలను కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు.కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రమశక్తిని అందించడం, ఫలితంగా వారు మరిన్ని ఆర్థిక లాభాలను గడించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చిందని మండిపడ్డారు.
'సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో ఈ నెల 26న జరిగే నిరసన, ఉల్లంఘన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, ఈశ్వరయ్య, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో చక్రేశ్వర స్వామికి 4 లక్షల వెండి కిరీటం సమర్పణ



శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్

పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో శ్రీకాళహస్తి ఆలయానికి అనుబంధంగా కొలువై ఉన్న శ్రీ చక్రేశ్వర స్వామికి 4 లక్షల రూపాయలు విలువగల వెండి కిరీటాని పట్టణానికి చెందిన వై వెంకట స్వామి యాదవ్ శనివారం ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా స్వామివారికి అందజేశారు ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకాల అనంతరం చక్రేశ్వర స్వామికి అలంకరించారు ఈ సందర్భంగా వెంకటస్వామి యాదవ్ మాట్లాడుతూ ఆలయానికి వెండి కిరీటం అందజేయటం చాలా సంతోషంగా ఉందని స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెంకటస్వామి యాదవ్ కుటుంబ సభ్యులు స్వప్న హరీష్ మన్నెంపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# కింగ్ డమ్ కి ఏ క్రెడిట్ వచ్చినా అతనికే..!




విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ కాబోతుంది. యూఎస్ ప్రీమియర్స్ ఈరోజు నైట్ పడుతున్నాయి. సినిమాపై అన్నిచోట్ల భారీ హైప్ ఉంది. విజయ్ దేవరకొండ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా ఈ సినిమా నిలుస్తుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ ఉన్నా కూడా ఈరోజు కింగ్ డమ్ టీం ప్రెస్ మీట్ పెట్టారు. సినిమాపై మరోసారి ఆడియన్స్ లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.సినిమా గురించి వీడీ ఇప్పటికే చాలా చెప్పాడు. ఐతే లేటెస్ట్ ప్రెస్ మీట్ లో ఒక సినిమాకు డైరెక్టర్ అనే వాడే అన్నిటికీ మూలమని అన్నాడు. సినిమా మొదలైనప్పటి నుంచి ఎవరి డ్యూటీస్ వాళ్లు చేసి వెళ్తారు. కానీ అందరినీ బ్యాలెన్స్ చేస్తూ వాళ్లని చూసుకునేది దర్శకుడు మాత్రమే. అందుకే సినిమాకు ఏ క్రెడిట్ వచ్చినా అది దర్శకుడికే అని అన్నాడు విజయ్ దేవరకొండ.అర్జున్ రెడ్డికి వచ్చిన క్రెడిట్ సందీప్ వంగాది.. గీతా గోవిందం కి వచ్చిన క్రెడిట్ బుజ్జికి.. కింగ్ దం కి వచ్చే క్రెడిట్ గౌతమ్ తిన్ననూరికే అన్నాడు విజయ్ దేవరకొండ. గౌతమ్ తో పాటు సినిమాకు కాంట్రిబ్యూట్ చేసిన అనిరుద్, నవీన్ నూలి ఇలా అందరు తమ బాధ్యత నిర్వర్తించారని అన్నాడు విజయ్ఇదే ప్రెస్ మీట్ లో ట్రైలర్ చివర్లో మాస్క్ తో కనిపించింది ఎవరు.. మేము పెద్ద హీరోని ఎక్స్ పెక్ట్ చేస్తున్నామని అడిగితే.. విజయ్ దేవరకొండ దానికి ఆన్సర్ ఇస్తూ అవును పెద్ద హీరోనే అనేశాడు. సో విజయ్ దేవరకొండ కింగ్ డమ్ లో పెద్ద హీరో క్యామియో రోల్ ఉంటుందా అనే ఎగ్జైట్ మెంట్ మొదలైంది.ఈ సినిమా ప్రమోషన్స్ విషయంలో విజయ్ చాలా కామ్ అండ్ కంపోజ్ గా ఉన్నాడు. ఎక్కడ తన పాత పద్ధతి ఫాలో అవ్వలేదు. సినిమా మీద విజయ్ ఐతే చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు తెలుస్తుంది. గౌతమ్ తిన్ననూరి జెర్సీ తర్వాత చేస్తున్న సినిమాగా కింగ్ దం మీద భారీ హైప్ ఉంది. మరి ఈ సినిమా ఏమేరకు ఆ అంచనాలను అందుకుంటుందో చూడాలి. కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ హీరోయిన్ గా నటించిన విషయం తెలిసిందే. అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ కూడా కింగ్ దం కి బాగా కలిసి వచ్చేలా ఉంది.

## బర్త్‌డే వెకేషన్‌లోనూ
# అందాల ఆరబోత





దశాబ్ద కాలం క్రితం '1 నేనొక్కడినే' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఆ సినిమా కమర్షియల్‌గా సరిగ్గా ఆడలేదు. కానీ మహేష్ బాబు, సుకుమార్‌లకు మంచి పేరును తెచ్చి పెట్టింది. అయితే హీరోయిన్‌గా నటించిన కృతి సనన్ గురించి పెద్దగా జనాలు మాట్లాడుకోలేదు. ఆ సమయంలోనే హిందీలో చేసిన హీరో పంతీ సినిమాతో మంచి గుర్తింపు లభించింది. తెలుగులో మరోసారి దోచేయ్ అంటూ నాగ చైతన్యతో కలిసి నటించింది. తెలుగులో చేసిన రెండు సినిమాలు నిరాశ మిగల్చడంతో మళ్లీ టాలీవుడ్ వైపు చూడకుండా హిందీ సినిమాలు వరుసగా చేస్తూ వచ్చింది. హిందీలో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచిన కృతి సనన్ సుదీర్ఘ గ్యాప్ తర్వాత ఆదిపురుష్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సీత పాత్రలో కృతి సనన్ ఆకట్టుకుంది.గత ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కృతి సనన్ ఈ ఏడాది కొత్త సినిమాను ఇంకా విడుదల చేయలేదు. తేరే ఇష్క్ మే అనే సినిమాను ఈ ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో ఆమె పాత్ర కొత్తగా ఉంటుందని అంటున్నారు. కృతి అధికారికంగా మరే కొత్త సినిమాకు కమిట్ అవ్వలేదు. ఇటీవల కృతి సనన్ తన బర్త్‌డేను సన్నిహితులతో కలిసి సముద్ర మధ్యలో జరుపుకుంది. జులై 27న తన బర్త్‌డే సందర్భంగా సన్నిహితులతో వెకేషన్‌కి వెళ్లింది. అక్కడ నుంచి తిరిగి వచ్చిన తర్వాత బర్త్ డే వెకేషన్‌కి సంబంధించిన ఫోటోలను, వీడియోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడంతో మరోసారి ఈమె వార్తల్లో నిలిచింది.వెకేషన్‌లో అందాల కృతి సనన్ ఎప్పటిలాగే ఆకట్టుకుంది. బర్త్‌డే వెకేషన్ ఫోటోలు అంటూ షేర్ చేసిన పలు ఫోటోల్లో కృతి సనన్ చాలా అందంగా కనిపించింది. సముద్రం మధ్యలో మరింత అందంగా కృతి కనిపిస్తుంది. ప్రైవేట్ బోట్‌లో కృతి అండ్ టీం ప్రయాణం చాలా అహ్లాదబరింతంగా సాగింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా అందంగా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం, స్పీడ్ బోట్‌తో సాహసం చేయడం కామన్ విషయం. కానీ కృతి బోట్ లోనూ వర్కౌట్‌లు చేసింది. ఆ వీడియోను కూడా షేర్ చేసింది. కిందకు వంగి డంబెల్స్‌ను లిఫ్ట్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన కృతి సనన్ అందరి దృష్టిని ఆకర్షించింది. కొందరు అక్కడకు వెళ్లినా వర్కౌట్ మానలేదా అంటూ కామెంట్ చేస్తే, మరికొందరు నీ పట్టుదలకు హ్యాట్సాఫ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.జేపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్‌లో డిగ్రీ చేసిన కృతి సనన్ ఫ్యాషన్ మోడల్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. బరేలీ కి బర్ఫీ, లుకా చుప్పి సినిమాలు ఆమె బాలీవుడ్ కెరీర్ స్పీడ్ అందుకునేలా చేశాయి. ఈమె నటించిన దిల్ వాలే, హౌస్ ఫుల్ సినిమాలు భారీ వసూళ్లు సాధించడంతో వెనక్కి తిరిగి చూసే అవకాశం రాలేదు. ముఖ్యంగా ఈమె నటించిన మిమి సినిమా 2021లో విడుదలై జాతీయ చలనచిత్ర ఉత్తమ నటీ అవార్డ్‌ను తెచ్చి పెట్టింది. అదే సినిమాకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డ్‌ను కూడా కృతి సనన్ అందుకుంది. ఆ సినిమాలో సరోగేట్ మదర్ పాత్రలో నటించడం ద్వారా నటనకు మంచి ఆస్కారం లభించింది. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ఎలాంటి పాత్రలు అయినా చేసేందుకు కృతి రెడీ అంటుంది.

# వార్ 2లో రొమాంటిక్ లవ్.. ప్రోమోతోనే హింట్ ఇచ్చారుగా..



ఇండియన్ సినిమా ప్రపంచంలో సరికొత్త రికార్డుల కోసం సిద్ధమవుతున్న భారీ బడ్జెట్ మల్టీ స్టారర్ యాక్షన్ థ్రిల్లర్ "వార్ 2" బజ్ రోజు రోజుకూ పెరుగుతోంది. బాలీవుడ్ మోస్ట్ హ్యాండ్సమ్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలయికలో వస్తున్న ఈ ప్రెస్టీజియస్ మూవీ ఆగస్టు 14న వరల్డ్ వైడ్ థియేటర్లలో సందడి చేయబోతోంది. ఈ సినిమాలో గ్లామరస్ హీరోయిన్ కియారా అద్వానీ కీలక పాత్రలో కనిపించనుండగా, బ్రహ్మాస్త్ర చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించాడు. భారీ బజ్ తో సినిమాకు సంబంధించి రిలీజ్ అవుతున్న ప్రతి అప్డేట్ ట్రెండింగ్ అవుతోంది. ఇక రొమాంటిక్ సాంగ్ ప్రోమో కూడా రిలీజ్ చేశారు.ఇప్పుడు ఈ బజ్ ను మరో లెవెల్ కు తీసుకెళ్లింది వార్ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమో. "ఊపిరి ఊయలగా..." అంటూ విడుదలైన ఈ పాట ప్రోమో వీడియో సోషల్ మీడియాలో వైరల్ ఆయింది. పాట ట్యూన్ వినగానే యూత్ లోనూ, అభిమానుల్లోనూ కొత్త ఎగ్జయిట్‌మెంట్ కనిపిస్తోంది. సంగీత దర్శకుడు ప్రీతమ్ కాంపోజ్ చేసిన ఈ మెలోడి సాంగ్ యాక్షన్ హంగామా మధ్యలో మంచి రొమాన్స్ ఉండబోతోందని ట్రెండ్ ఎక్కేసింది.ఇప్పటికే ట్రైలర్ తో పెద్ద ఎత్తున క్యూరియాసిటీ క్రియేట్ చేసిన వార్ 2 టీమ్, ఇప్పుడు ఫస్ట్ సింగిల్ తో ప్రమోషన్ వేగం పెంచింది. ఈ పాటలో హృతిక్ స్క్రీన్ ప్రెజెన్స్, కియారా గ్లామర్ హైలైట్ కానున్నాయన్న టాక్. ముఖ్యంగా కియారా బికినీ లుక్ కూడా ట్రెండ్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇక రేపు విడుదలయ్యే ఫుల్ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి.ఈ సినిమా గురించి మాట్లాడుకుంటే, కాస్టింగ్ రెమ్యునరేషన్ కూడా టాక్ ఆఫ్ ది టౌన్ ఆయింది. ఇండస్ట్రీ రిపోర్ట్స్ ప్రకారం ఎన్టీఆర్ రూ.60 కోట్లు, హృతిక్ రూ.48 కోట్లు, కియారా అద్వానీ రూ.15 కోట్లు, దర్శకుడు అయాన్ ముఖర్జీ రూ.35 కోట్లు తీసుకున్నట్టు వినిపిస్తోంది. అంటే కేవలం ఈ నలుగురికి రూ. 150 కోట్ల పైనే వెచ్చించారు. మొత్తం సినిమాకు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ తెలుగులో కూడా ఎక్కడా తగ్గకుండా మార్కెట్ పెంచుకుంటోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగ వంశీ, తెలుగు హక్కులు రూ.80 కోట్లకు దక్కించుకున్నారు. బాలీవుడ్ నుంచి ఈ రేంజ్‌లో హక్కులు అమ్ముడయ్యే ట్రెండ్‌ని వార్ 2 మరోసారి ప్రూవ్ చేసింది.వార్ 2 విడుదల తేదీ కూడా ఆసక్తికరంగా మారింది. అదే రోజున రజినీకాంత్ 'కూలీ' కూడా థియేటర్లలో రిలీజ్ కాబోతుండడంతో బాక్సాఫీస్ వద్ద రెండు భారీ సినిమాల మధ్య వార్ ప్రారంభం కానుంది. ఇది కేవలం రెండు సినిమాల పోటీ మాత్రమే కాదు, బాలీవుడ్-సౌత్ ఇండస్ట్రీలు, స్టార్ హీరోల ఫ్యాన్స్ మధ్య సవాల్. అటు కూలీ పాటలు ఇప్పటికే పెద్ద హిట్ అయితే, ఇటు వార్ 2 మొదటి సింగిల్ ప్రోమో ఆడియన్స్‌ను బాగా ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. ఇక ఫైనల్ గా, ఏ సినిమా బాక్సాఫీస్‌ను స్థాయిలో షేక్ చేస్తుందో చూడాల్సిందే.



## సంజూ భాయ్ ఆస్తులు, వ్యాపారాలు గురించి
# ఈ విషయాలు తెలుసా?

బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోనూ తనదైన ముద్ర వేసిన స్టార్ సంజయ్ దత్. ఈయన కెరీర్ ఆరంభంలో హిందీ సినిమాలకు పరిమితం అయ్యారు. ఆ సమయంలోనూ సంజయ్ దత్ గురించి సౌత్‌లో ప్రముఖంగా చర్చ జరిగేది. ఆయనకు సంబంధించిన కొన్ని వివాదాస్పద విషయాలు, సినిమాలు జాతీయ స్థాయిలో చర్చ జరిగిన సందర్భాలు చాలానే ఉన్నాయి. అందుకే ఆయన దేశ వ్యాప్తంగా సుపరిచితుడు అయ్యాడు. ఇప్పుడు ఆయన సౌత్‌లోనూ వరుస సినిమాలు చేస్తున్నాడు. తెలుగు, తమిళ్, కన్నడ సినిమాల్లో ఈయన నటిస్తున్న కారణంగా పాన్ ఇండియా సీనియర్ స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కమ్ విలన్ అంటూ ఆయన్ను ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు పిలుస్తున్నారు. ఆయన ఈ వయసులోనూ కొత్త అభిమానులను సొంతం చేసుకుంటున్నాడు.సంజయ్ దత్ తాజాగా తన బర్త్‌డేను జరుపుకున్నారు. ఆ సందర్భంగా ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాలోని ఆయన లుక్‌ను రివీల్ చేయడం జరిగింది. చనిపోయి దెయ్యంగా మారిన ప్రభాస్ తాత పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడు. సినిమాకు అత్యంత కీలక పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడని ఇప్పటికే మేకర్స్ చెప్పకనే చెప్పారు. ఆ మధ్య ఈయన నటించిన డబుల్ ఇస్మార్ట్ శంకర్ నిరాశ మిగిల్చినా అందులోని పాత్ర గురించి ఇప్పటికీ చర్చ జరుగుతూనే ఉంది. తప్పకుండా సంజయ్ దత్ మరోసారి ఆకట్టుకుంటాడు అనే విశ్వాసంను అభిమానులు, ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు విశ్వసిస్తున్నారు. ఆ పాత్ర సంజయ్ దత్ చేయడం వల్ల సినిమా వెయిట్ పెరిగిందని మారుతి పలు సార్లు అన్నాడు.కొన్ని కారణాల వల్ల జైలు జీవితం గడిపిన సంజయ్ దత్ ఆస్తుల విషయం చాలా మందికి తెలియదు. ఆయన ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వరుస సినిమాలు చేస్తున్నాడని, సౌత్ సినిమాలు చేస్తే ఎక్కువ డబ్బు వస్తుందని ఇక్కడ చేస్తున్నాడని అనుకుంటున్నారు. కానీ ఆయన ఆస్తులు వందల కోట్లలో ఉంటాయని బాలీవుడ్ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయన కేవలం నటనపై మాత్రమే దృష్టి పెట్టకుండా వ్యాపారాలపైనా దృష్టి పెట్టారు. ఆయన పూర్తి స్థాయిలో వ్యాపారాలు చేయకున్నా సహ భాగస్వామిగా కొన్ని కంపెనీలు, కొన్ని సంస్థలు నడుస్తున్నాయి. వాటి ద్వారా భారీ మొత్తంలో సంజయ్ దత్ సంపాదిస్తున్నాడు అని బాలీవుడ్ వర్గాల వారు అంటూ ఉంటారు. ఆయన లైఫ్ స్టైల్ మాత్రం చాలా సింపుల్‌గా ఉండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంటుంది.సౌత్‌లో సంజయ్ దత్ ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.10 కోట్ల నుంచి రూ.15 కోట్ల పారితోషికం అందుకుంటున్నాడు. అంతే కాకుండా డాన్ టౌన్, కార్టెల్ అండ్ బ్రదర్స్, సైబర్ మీడియా ఇండియా కంపెనీల్లో సంజయ్ దత్‌కి భాగస్వామ్యం ఉంది. సంజయ్ సొంతంగా ఒక విస్కీ బ్రాండ్‌ను కొనసాగిస్తూ ఉన్నాడు. దానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది, దాని ధర రూ.1500 లు. ముంబైలోని ఖరీదైన ఏరియాలో సంజయ్ దత్‌కి ఆస్తులు ఉన్నాయి. ముఖ్యంగా చాలా ఖరీదైన ఇల్లు ఉంది. దత్ కి దుబాయ్‌లోనూ, మరో రెండు మూడు దేశాల్లోనూ ఆస్తులు ఉన్నాయని టాక్ ఉంది. ఆ విషయమై ఆయన ఎప్పుడూ క్లారిటీ ఇవ్వలేదు. అంతే కాకుండా కోట్ల విలువ చేసే కార్లు తన గ్యారేజ్‌లో ఉన్నాయి.అభిరుచితో సంజయ్ దత్ సేకరించిన వాచ్ ల ఖరీదు దాదాపుగా రెండున్న కోట్ల నుంచి మూడు కోట్ల వరకు ఉంటుందని బాలీవుడ్‌లో టాక్ ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే సంజయ్ దత్ గురించి చాలా విషయాలు ఉన్నాయి. ఆయన ఆర్థికంగా చాలా స్ట్రాంగ్‌గా ఉన్నారు, నటనపై ఆసక్తితో మాత్రమే ఆయన నటిస్తున్నారు.

# గోవాలో 90 s స్టార్స్ రీయూనియన్ సౌండ్!

ఇప్పటి వరకు మన ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో సీనియర్ హీరోలు, హీరోయిన్లు, దర్శకులు ప్రతి ఏడాది రీయూనియన్ పార్టీ నిర్వహించడం పెద్ద ట్రెండ్‌గా మారిపోయింది. ప్రతిసారి వేర్వేరు ప్రదేశాల్లో ఈ వేడుక జరుగుతుంది. చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, నాగార్జున, మోహన్‌లాల్, సుమలత, శరత్‌కుమార్, రషిక, ఇలా అనేకమంది సినీ ప్రముఖులు పాల్గొంటుంటారు.ఇప్పుడు ఇదే ట్రెండ్‌ను ఫాలో అవుతూ, 90ల నుంచి 2000ల మధ్య కేరియర్ ప్రారంభించిన ప్రముఖ నటీనటులు ఇటీవల గోవాలో ఒక స్పెషల్ రీయూనియన్ నిర్వహించారు. ఈ రీయూనియన్ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.ఈ వేడుకలో ప్రముఖ నటులు జగపతిబాబు, శ్రీకాంత్, దర్శకులు కెఎస్ రవికుమార్, శంకర్, ప్రభుదేవా, మోహనరాజా, లింగుస్వామి, హీరోయిన్స్ మహేశ్వరి, సిమ్రన్, మీనా, ఊహా, సంగవి, మాళవిక, రీమా సేన్, శివా రంజనీ తదితరులు పాల్గొన్నారు. అందరూ తమ తమ జీవితాల్లో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, ఈ పార్టీకి హాజరై గొప్పగా ఎంజాయ్ చేశారు.బీచ్ వద్ద రిలాక్స్ అవుతూ, సూర్యాస్తమయం చూసుకుంటూ, యాట్ రైడ్స్ చేస్తూ సెల్ఫీలతో మధుర జ్ఞాపకాలను రీకాల్చుకున్నారు. వీరి హ్యాపీ మోమెంట్స్ ఫోటోలు చూసిన ప్రతీ ఒక్కరూ ఒకసారి ఆ నాటి గోల్డెన్ డేస్ గుర్తు చేసుకున్నారు. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు షేర్ చేయడంతో నెట్‌లో వైరల్‌గా మారాయి. 90లలో చిన్న తెర నుంచి పెద్ద తెరకు వచ్చిన ఈ సెలెబ్రిటీలు ఇప్పుడు మళ్లీ కలిసి సందడి చేయడం ఫ్యాన్స్‌ను చాలా హ్యాపీగా చేసింది.ఈ ఫోటోలు చూసిన పలువురు ప్రేక్షకులు, "మళ్లీ వీరందరూ కలిసి ఏదైనా సినిమా చేయాలి", "మీ కెమిస్ట్రీను మరోసారి వెండితెరపై చూడాలని ఉంది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. యథార్థంగా చెప్పాలంటే, 90ల తరం సినీ అభిమానులకు, ఈ సెలెబ్రిటీలకు మళ్లీ కలిసే అవకాశం చాలా అరుదుగా లభిస్తుంది. కానీ గోవాలో జరిగిన ఈ రీయూనియన్ వీళ్లందరికీ కొత్త ఎనర్జీ ఇచ్చినట్టైంది.

